RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 164 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 19-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

దినము దినము చదువు దిన చర్యలో నీవు.
వాయిదేయబోకు వలదు ననుచు
సదువు సంధ్యలోనే సక్కని భవితంట
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
నలుమాసు విజయప్రసాద్
తెలుగు బోధకులు,కవి

-----------------------


## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.





## బంగ్లా చొరబాటు దారులకు అండ

- ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం
- రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా

**పాట్నా,**
ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటు-దారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి

-మిగతా 2 లో






## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

### కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య

- కాంగ్రెస్‌కు బలమైన ఓటుబ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగింపు
- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా

-మిగతా 2 లో





## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

- రాహుల్ విమర్శలను ఖండించిన ఈసీ
- అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం
- రాహుల్ విమర్శలపై మండిపడ్డ బీజేపీ నేతలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో

-మిగతా 2 లో



## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

- నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్

**న్యూఢిల్లీ,**
నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు

-మిగతా 2 లో

## అన్ని మతాలను గౌరవిస్తాను

- సీజేఐ బీఆర్ గవాయ్



**డీల్లీ: సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అన్ని మతాలను గౌరవిస్తానని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. ఖజురహో ఆలయ సమూహంలో ఉన్న విష్ణు దేవుడి విగ్రహానికి చెందిన వివాదంపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద ఖజురహో ఆలయ సమూహంలో ఉన్న జవారి టెంపుల్‌లో

-మిగతా 2 లో




## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- 21న వెయ్యి స్తంభాల గుడిలో తొలి బతుకమ్మ
- గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా సంబరాలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు.

-మిగతా 2 లో







## హైదరాబాద్‌లో మొబైల్ చెక్ పాయింట్ల నయా దందా

### బండి చూడకుండానే పొల్యూషన్ సర్టిఫికెట్

నకిలీ సర్టిఫికెట్లు ఎలావస్తున్నాయి..?
"నీలగిరి ఎక్స్‌ప్రెస్ "
ప్రత్యేక నిఘాలో దిమ్మతిరిగే నిజాలు
( సబ్ ఎడిటర్, అలేటి నవీన్ )





**హైదరాబాద్, సెప్టెంబర్ 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
హైదరాబాద్ మహా నగరంలో వాహనాల పొల్యూషన్ చెకింగ్ పేరుతో పెద్ద ఎత్తున దందా జరుగుతున్నట్లు నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక నిఘాలో బయటపడింది. వాహనాన్ని చెక్ చేయకుండానే కేవలం ఫోటో తీసి డబ్బులు వసూలు చేసి సర్టిఫికెట్ ఇస్తున్నరు మొబైల్ పొల్యూషన్ చెక్ పాయింట్లు వాహనదారులకు శాపంగా మారాయి. నిఘాలో దిమ్మతిరిగే నిజాలు వెలుగులోకి వచ్చాయి. బండి చూడక్కర్లేదు, పొగ పరీక్షలు చేయక్కర్లేదు, కేవలం డబ్బు చెల్లిస్తే చాలు సర్టిఫికెట్ చేతికందుతుంది. కానీ ఇలాంటివి అసలు పనికిరాని సర్టిఫికెట్లు. రవాణా శాఖ అధికారులు తనిఖీ చేస్తే వాహనదారులు జరిమానా తప్పించుకోలేరు. పోల్యూషన్ సర్టిఫికెట్ జారీ చేసే ముందు వాహనాన్ని పరీక్షించి, పొగ ఉద్గార స్థాయిని మదింపు చేసి, ఆ ఆధారంగా ఆరు నెలలు, ఏడాది లేదా రెండు సంవత్సరాల కాలపరిమితితో సర్టిఫికెట్ ఇవ్వాలి. కానీ గ్రేటర్ హైదరాబాద్‌లో కొంతమంది మొబైల్ చెక్ పాయింట్లు ఈ ప్రక్రియను పూర్తిగా పక్కనబెట్టి

-మిగతా 2 లో






## స్కాలర్‌షిప్‌కు బ్రిటన్ ఓకే

### రాష్ట్ర విద్యార్థులకు ఇచ్చేందుకు అంగీకారం

- భారత బ్రిటిష్ హై కమిషనర్ తో సీఎం భేటీ
- కొత్త ఎడ్యుకేషన్ పాలసీని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి



2 లో

## బంగ్లా చొరబాటు దారులకు అండ

(మొదటి తరువాయి)

అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటు-దారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్నతప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా' అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు- సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీ-వల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

(మొదటి తరువాయి)

భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

(మొదటి తరువాయి)

భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీ స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

## అన్ని మతాలను గౌరవిస్తాను

(మొదటి తరువాయి)

ఏడు అడుగుల విష్ణుమూర్తి విగ్రహం ఉన్నది. అయితే ఆ విగ్రహాన్ని ధ్వంసం చేశారని, దాని స్థానంలో మరో విగ్రహాన్ని ప్రతిష్టించాలని సుప్రీంకోర్టులో పిల్ వేశారు. ఆ పిల్‌పై మంగళవారం వాదనలు జరిగాయి. ఆ సమయంలో చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.రాకేశ్ దలాల్ అనే వ్యక్తి పిటీషన్ వేశారు. మొఘల్ రాజుల కాలంలో డ్యామేజ్ అయిన విగ్రహాన్ని తొలగించి కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అయితే సీజేఐ గవాయ్ ఆ పిల్‌పై స్పందిస్తూ.. ఇది నిజమైన పిల్ అని, ఏదైనా చేయమని వెళ్లి ఆ దేవుడినే అడుగు అని, విష్ణుభగవానుడికి వీర భక్తుడిని అని చెప్పుకుంటున్నావు కదా, అయితే పూజలు, ప్రార్థనలు చేయమని సీజేఐ అన్నారు. ఆ ఆలయం పురావస్తు శాఖ ఆధీనంలో ఉందని, కొత్త విగ్రహ ప్రతిష్టాపనకు పురావాస్తుశాఖ అనుమతి అవసరమని, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నట్లు సీజేఐ తెలిపారు.ఒకవేళ నువ్వు శైవానికి వ్యతిరేకం కాదనుకుంటే, ఖజురహో ఆలయ సమూహంలోనే పెద్ద శివలింగం ఉన్నదని, అక్కడకి వెళ్లి పూజలు చేయాలని పిటీషనర్‌ను సీజేఐ గవాయ్ కోరారు. ఖజురహో ఆలయంపై తాను చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించారని సీజేఐ గవాయ్ అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తానని ఆయన చెప్పారు.

## స్కాలర్ షిప్‌కు బ్రిటన్ ఓకే

- భారత బ్రిటిష్ హై కమిషనర్ తో సీఎం భేటీ
- కొత్త ఎడ్యుకేషన్ పాలసీని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి

హైదరాబాద్,

: భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ-హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంతకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

# సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

(మొదటి తరువాయి)

వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు-ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు-తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు- బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు-వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

(మొదటి తరువాయి)

బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు- చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.


## హైదరాబాద్ లో మొబైల్ చెక్ పాయింట్ల నయా దందా


(మొదటి తరువాయి)

డబ్బు కోసమే నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నాయి. నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి ప్రత్యేక నిఘాలో భాగంగా ఒక చెక్ పాయింట్ వద్ద సర్టిఫికెట్ కోరగా, వాహనం పరీక్షించకుండానే కేవలం ఫోటో తీసి సర్టిఫికెట్ ఇచ్చారు. నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కలిపి రోజుకు 80%-%150 వరకు వాహనాలకు ఇలాగే నకిలీ సర్టిఫికెట్లు ఇస్తున్నట్టు తేలింది. రవాణా శాఖ పోర్టల్‌లో ఇలాంటి సర్టిఫికెట్లు అప్డేట్ కావు. ఒకవేళ తనిఖీ సమయంలో అది రియల్ కాదని తేలితే వాహనదారులే ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

**ప్రజలకు హెచ్చరిక**

(1) పొల్యూషన్ సర్టిఫికెట్ తీసుకునే ముందు వాహనం నిజంగా చెక్ చేస్తున్నారో లేదో నిర్ధారించుకోండి.





(2) రవాణా శాఖ పోర్టల్‌లో మీ వాహనం వివరాలు అప్డేట్ అయ్యాయో లేదో తప్పనిసరిగా చెక్ చేయండి.

3) నకిలీ సర్టిఫికెట్ ఇచ్చారని అనుమానం వస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయండి.

ప్రజలను మోసం చేస్తున్న ఈ చెక్ పాయింట్లపై రవాణా శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# లాభాల్లో వాటా చెల్లించండి

సెప్టెంబర్ 19 ధర్నా విజయవంతం చేయండి

**రామగుండం, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: రామగుండం జిడికె వన్, లెవెన్ ఇంక్లైన్‌లలో జరిగిన గేట్ మీటింగ్‌లలో కార్మికులకు విజ్ఞప్తి చేసిన ఏఐటీయూసీ నాయకులు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి 35 శాతం వాటా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లపై సర్క్యులర్‌లు జారీ చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 19న అన్ని జీఎం కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.జిడికె 11వ ఇంక్లైన్, వన్ ఇంక్లైన్, ఏరియా వర్క్‌షాప్‌లలో జరిగిన సమావేశాల్లో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం మాట్లాడుతూ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించిన అంశాలపై ఆరు నెలలు గడిచినా చర్యలు తీసుకోలేదని, సెప్టెంబర్ 12న జరిగిన




సమావేశాన్ని బహిష్కరించాల్సి వచ్చిందన్నారు. ఈ ధర్నాలో మాదన మహేష్, సంకె అశోక్, చక్రపాణి, ఉప్పులేటి తిరుపతి, మల్లికార్జున్, నాయిని శంకర్, బలుసు రవి, నరేశ్, భాస్కర్, రాజేష్, తిరుపతి, లింగయ్య, రంజిత్, చంద్ర మోహన్, శ్రీరాములు, రాజాలు, అంజయ్య, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు .

**బొగ్గు పెన్షనర్లకు**

**ముందస్తుగా సెప్టెంబర్ పెన్షన్ చెల్లించండి**

దేశవ్యాప్తంగా దేవి నవరాత్రులు, తెలంగాణలో బతుకమ్మ పండుగలు జరుపుకునే నేపథ్యంలో సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 2 వరకు వరుస సెలవులు ఉండనున్నాయి. బ్యాంకులు అక్టోబర్ 3, 4 తేదీల్లో మాత్రమే తెరచి ఉండనున్నాయి. ఈ పరిస్థితుల్లో ఐదు లక్షల బొగ్గు పెన్షనర్లకు పండుగ రోజుల్లో ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పెన్షన్ ముందుగానే జమ చేయాలని కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులను కోరుతున్నారు.ఈ మేరకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ విజ్ఞప్తి చేశారు.

2025 సెప్టెంబర్ 19, శుక్రవారం హైదరాబాద్, తెలంగాణ




మాసం - పక్షం

భాద్రపద మాసం, కృష్ణ పక్షం

తిథి

త్రయోదశి (Trayodashi): సెప్టెంబర్ 18 రాత్రి 11:24 - సెప్టెంబర్ 19 సాయంత్రం 11:37

చతుర్దశి (Chaturdashi): సెప్టెంబర్ 19 సాయంత్రం 11:37 - సెప్టెంబర్ 21 రాత్రి 12:17

నక్షత్రం

ఆశ్లేష (Ashlesha): సెప్టెంబర్ 18 ఉదయం 6:32 - సెప్టెంబర్ 19 ఉదయం 7:05

మఘా (Magha): సెప్టెంబర్ 19 ఉదయం 7:05 - సెప్టెంబర్ 20 సాయంత్రం 8:05

శుభ సమయాలు

అభిజిత్ ముహూర్తం: ఉదయం 11:45 - మధ్యాహ్నం 12:34

బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:32 -5:20

అశుభ సమయాలు

రాహుకాలం: ఉదయం 10:39 - మధ్యాహ్నం 12:09

యమగండం: మధ్యాహ్నం 3:10 - సాయంకాలం 4:41

గులికా: ఉదయం 7:38 - 9:09

వర్జ్యం: సాయంత్రం 7:35 - రాత్రి 9:15

# ప్రధాని మోదీ నాయకత్వానికి ప్రపంచ దేశాలు జేజేలు

- గంగాడి కృష్ణారెడ్డి





**హుజురాబాద్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో బీజేపీ శ్రేణులు నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆలోచనలు, పాలన విధానాలతో భారతదేశం తిరుగులేని శక్తిగా అవతరించిందని, ఆయన నాయకత్వానికి ప్రపంచ దేశాలు జేజేలు పలుకుతున్నాయని పేర్కొన్నారు. సేవా పక్వాడ కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఆయన, మోదీ సారథ్యంలో దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నిత్యావసర వస్తువులపై పన్నుల భారాన్ని తగ్గించేందుకు జీఎస్టీ సవరణలు చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ అమల్లోకి రానుందని, ప్రజలకు ఉపశమనం కలగనుందని వివరించారు. అంతర్జాతీయ, దేశీయ వ్యతిరేక శక్తుల కుట్రల మధ్య మోదీ ప్రభుత్వం నిలదొక్కుకొని పరిపాలన కొనసాగిస్తోందని, దేశ ప్రజలు ఆయనపై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని, స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు.

# పేదల అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ







**షాద్‌నగర్,**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండలానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ.15 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ సేవలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు వైద్య సహాయం అందించేందుకు ఈ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ**
"రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నా, పేద ప్రజలకు అండగా ఉండే ప్రజాపాలన ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వమే. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించడమే కాకుండా, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీం, బాలరాజ్ గౌడ్, దర్శన్, శ్రీను నాయక్, సురేష్, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని తెలకపల్లి ప్రభుత్వ వైద్యశాల

**తెలకపల్లి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలకపల్లి మండల కేంద్రంలోని శ్రీశైలం జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ వైద్యశాల కొన్ని సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ శిథిలావస్థలో కొనసాగుతోంది. 2023లో అప్పటి ప్రభుత్వం రూ. 1.56 కోట్ల నిధులతో నూతన వైద్యశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ నిర్మాణ పనులు పూర్తి కాక, వైద్య సేవలు ప్రారంభించలేని పరిస్థితి నెలకొంది. పలు మార్లు అధికారులు పరిశీలించినా పనులు వేగవంతం కాలేదు. నిత్యం వందలాది మంది ప్రజలు వైద్యం కోసం ఈ కేంద్రాన్ని ఆశ్రయిస్తున్నా, అసంపూర్ణ నిర్మాణం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంట్రాక్టర్ ప్రకారం, గతంలో చేసిన పనులకు ప్రభుత్వం నిధులు విడుదల



చేయకపోవడం వల్ల నిర్మాణం నిలిచిపోయిందని తెలుస్తోంది. ఆవరణ భాగానికి నిధులు లేకపోవడంతో నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. ఇటీవల ఎమ్మెల్యే ఆకస్మికంగా పర్యటించిన సమయంలో ఈ సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఆవరణ భాగాన్ని సిసి రోడ్డుతో పూర్తిచేసినప్పటికీ, నూతన హాస్పిటల్ ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాత హాస్పిటల్ ముందు భాగం బురద, వరద నీటితో నిండిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రజల అవసరాల దృష్ట్యా, నూతన హాస్పిటల్ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి, సంబంధిత శాఖకు అప్పగించాలని ప్రజలు కోరుతున్నారు. వైద్య సేవలు అందుబాటులోకి రావాలని, అధికారుల తక్షణ చర్యలు అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని వైకుంఠదామం సమీపంలో గల 435 సర్వే నెంబర్‌లో ఉన్న దాదాపు 30 ఎకరాల ప్రభుత్వ బీడు భూములను అక్రమంగా చదును చేసిన ఘటనపై మండల తహసీల్దార్ రాగ్య నాయక్ తీవ్రంగా స్పందించారు. గురువారం నాడు సర్వేయర్, రెవిన్యూ సిబ్బందితో కలిసి ఆయా భూములను పరిశీలించిన తహసీల్దార్, ప్రభుత్వ భూములపై అక్రమంగా కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైకుంఠదామం ప్రక్కన ఉన్న ఈ భూములను గ్రామానికి చెందిన కొంతమంది నాయీ బ్రాహ్మణులు మంగలి నాముగా నామకరణం చేసుకొని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. జేసీబీలు, ఇతర యంత్రాలు వాడి చదును చేస్తే వాటిని సీజ్ చేస్తామని, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 435 సర్వే నెంబర్‌లో గల ఈ భూములపై భూ భారతి ద్వారా ఎటువంటి పట్టాదార్ పుస్తకాలు ఇవ్వబోమని తహసీల్దార్ రాగ్య నాయక్ తెలిపారు. పైరవీలకు ఆస్కారం లేదని, ఎవరికి అయినా ఈ భూములపై పట్టాలు ఇవ్వబోమని స్పష్టంగా చెప్పారు. గ్రామానికి దగ్గరగా ఉన్న ఈ 30 ఎకరాల భూములను ప్రభుత్వ అవసరాలకు వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సర్వేయర్లు, ఆర్.ఐ., రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు



**ఎలిగేడు, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల కేంద్రంతో పాటు ర్యాకలదేవపల్లి, శివపల్లి గ్రామాల్లో నాణ్యమైన వరి విత్తనాల పరిశీలన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సతీష్ చంద్ర, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త హరికృష్ణ పాల్గొని రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. రైతులు నాణ్యమైన విత్తనాలను వాడినట్లయితే పంట దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. చిరు సంచుల ద్వారా పంపిణీ చేసిన వరి విత్తనాలను పరిశీలించిన అనంతరం, విత్తన ఉత్పత్తిలో తీసుకోవాల్సిన మెలకువలు, చీడపీడల నివారణ, సస్యరక్షణ విధానాలపై రైతులకు వివరించారు. ఈ పంటల ద్వారా వచ్చే విత్తనాలను ఇతర రైతులకు అందించాలన్న సూచనను కూడా చేశారు. సస్యరక్షణలో భాగంగా సుడిదోమ, ఆకునల్లి, బ్యాక్టీరియా ఎండాకు తెగులుల లక్షణాలను రైతులకు వివరించి, అవసరమైన పురుగుమందుల పిచికారిపై సూచనలు ఇచ్చారు. నానో యూరియా పిచికారి చేసిన పంట పొలాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. ఉమాపతి, ఏఈఓలు సురేష్, గణేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మేదరి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవం




**దేవరకొండ,సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ పట్టణం లో సెప్టెంబర్ 18 ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు మేధరు సంఘం నాయకులు, వెదురు కుల వృత్తి సభ్యులు, బిసి నాయకులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక వేత్త, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తక్షణమే మేధరులకు 10 ఎకరాల భూమిని నియోజకవర్గస్థాయిలో స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులు కేటాయించాలని కోరారు. మేదర్ల యొక్క వృత్తిని పరిరక్షించాలని, కాలుష్య పూరితమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించేటటువంటి వెదురు మొక్కలను పెంచి కాలుష్య రహితమైనటువంటి సమాజం కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీశీను, లౌడియా భాష చౌహన్, అప్పం వీరయ్య, రెడ్డి కోటేశ్వరరావు,సురకారం దశరథ గౌడ్ , మేదర సంఘం నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న సదరం కేసులను వచ్చే నెలలోపు పరిష్కరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి.



**నల్లగొండ ,'సెప్టెంబర్ 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరాన్ని సందర్శించారు. సదరం క్యాంపు లను ఆసుపత్రిలోని పాత భవనంలో నిర్వహిస్తుండగా, నూతన భవనంలోకి మార్చాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అయితే కొత్త భవనానికి సంబంధించిన పార్టీషన్ ,ఎలివేషన్ పనులవల్ల శిబిరం మార్పు సాధ్యమా కాలేదని డిఆర్ డి ఓ శేఖర్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పాత భవనంలోని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్త భవనంలో సదరం క్యాంపు ల నిర్వహణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక పెండింగ్ లో ఉన్న 2564 సదరం దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల నాటికి క్యాంపుల నిర్వహన,పరిష్కారం పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జి జి హెచ్ డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ నగేష్ తదితరులు ఉన్నారు.


# కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**అనుముల,సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అనుముల గ్రామానికి చెందిన కుందూరు భరత్ రెడ్డి రాత్రి గంటలకు గుండెపోటుతో మరణించారు.. భరత్ రెడ్డి మరణ వార్త తెలుసిన నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గురువారం అనుములలో నివాసానికి



చేరుకొని ఆయన భౌతికయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనుముల మండలపార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు, కుందూరు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మెకు బీఆర్ఎస్ మద్దతు





**కల్వకుర్తి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఆశ్రమ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు గత 10 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల, ఆమనగల్, వెల్దండ ప్రాంతాల నుంచి విధులకు వస్తున్న వర్కర్లు తమ సమస్యల పరిష్కారానికి పట్టణ కేంద్రంలో గత 7 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ మద్దతు ప్రకటించారు. వర్కర్లతో కలిసి సమ్మె ప్రాంగణానికి చేరుకున్న ఆయన, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ "విద్యా సంస్థల్లో పనిచేస్తున్న వర్కర్లు ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి బయలుదేరి రాత్రి 8 గంటల వరకు సేవలందిస్తున్నారు. అయినప్పటికీ వారికి జీతాలు లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలి. లేకపోతే వర్కర్లతో కలిసి పెద్ద ఉద్యమం చేపడతాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్లు శ్రీశైలం, సత్యం, కాటన్ మిల్లు అధ్యక్షులు సూర్య ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, టౌన్ అధ్యక్షులు బావుండ్ల మధు, మబ్బు సాయిలు, రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య, మనోహర్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, పోలే అశోక్, శ్రీనివాస్ గౌడ్, భగత్ సింగ్, గోపాల్, బన్ని, శ్రీధర్, విష్ణు, రామకృష్ణ, సత్యం, కార్మికులు, కార్మిక సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి మార్గం: బండ పర్వతాలు



**తెలకపల్లి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలకపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బండ పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి మార్గమని, క్రీడల రంగంలో రాణించే విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, దేశం గర్వించేలా ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, తెలకపల్లి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు, క్రీడా మైదానాన్ని ఉచితంగా అందించిన పరమాత్మ చారి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే





**దేవరకొండ,సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ (బాలుర)ఉన్నత పాఠశాలలో 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) దేవరకొండ నియోజక వర్గ స్థాయి అండర్ 14&17 బాల, బాలికల క్రీడల పోటీలను ఎమ్మెల్యే బాలు నాయక్,అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రంలో నిర్వహించే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. దేవరకొండ క్రీడల అభివృద్ధి కోసం చర్యలు చేపడతామని వెల్లడించారు. దేవరకొండ నియోజక వర్గంలో ప్రతి మండలాల్లో ఒక్క మినీ స్టేడియాల నిర్మాణంపై యోచిస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ పట్టణంలోని జూనియర్ కళాశాలలో మినీ స్టేడియం నిర్మాణం కొరకు 2కోట్ల రూపాయలు మంజూరు అయింది , త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతమని,ఇండియన్ నేవి ఎయిర్ ఫోర్స్ లో లెఫ్టినెంట్ పైలట్ లో ఎంపికైన ముదిగొండ గ్రామానికి చెందిన అరవింద్ చౌహాన్ ని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా మేదర సంఘం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బకాయి వేతనాల చెల్లింపుకు గ్రామపంచాయతీ సిబ్బంది ధర్నా



**కల్వకుర్తి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు చెల్లించాలని యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రెండు నుంచి ఐదు నెలలుగా జీతాలు రాక, పండుగల సమయంలో కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 51 సవరణతో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్లు, ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విధుల్లో మరణించిన కార్మికులకు రూ. 20 లక్షల నష్టపరిహారం, దహన సంస్కారాలకు రూ. 20 వేల సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, స్థలాల కేటాయింపు కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్, పరశురాములు, గెలువయ్య, బి. ఆంజనేయులు, బి. బాలస్వామి, కృష్ణమ్మ, హుస్సేన్, లక్ష్మమ్మ, శాంతమ్మ, అలివేలు, ఆంజనేయులు, కృష్ణయ్య, జంగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వమే దేశానికి శ్రీరామరక్ష: బిజెపి నేతలు



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తిమ్మాపూర్ మండలంలోని అలుగునూరు శ్రీ వెంకటేశ్వర కాలనీలో సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా బిజెపి నేతలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర, మండల కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కో కన్వీనర్ ఎర్రోజు లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ సారధ్యమే దేశానికి శ్రీరామరక్షగా నిలుస్తుందని, 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా మోదీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూట్ల శ్రీనివాస్, బోనాల మోహన్, వేల్పుల రవీందర్ యాదవ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో సిటీ కాలేజ్ కమిటీ ఏర్పాటు




**హైదరాబాద్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ సోషల్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో సిటీ కాలేజ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోరాట స్ఫూర్తిని కూడా కలిగి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అనేకమంది ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఏర్పడిందని, ఆ త్యాగాలను గుర్తుంచుకొని విద్యార్థులు సమాజ సేవ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన కమిటీలో ప్రకాష్ అధ్యక్షుడిగా, విజయ్ ఉపాధ్యక్షుడిగా, రాహుల్ కార్యదర్శిగా, గజేంద్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొని నూతన కమిటీకి మద్దతు ప్రకటించారు.

# రైతులకు అందుబాటులో సబ్సిడీ వ్యవసాయ పరికరాలు

**అమ్రాబాద్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్, పదర మండల కేంద్రాల్లో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి Dr. జి. మహేశ్ రెడ్డి తెలిపారు. రైతులు సంబంధిత రైతు వేదికల్లోని AE ఓ వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీపై పరికరాలు అందించనున్నారు. అందుబాటులో ఉన్న పరికరాల్లో బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్లులు, డిస్క్ హ్యారోలు, కల్టివేటర్లు, పవర్ వీడర్లు, బ్రష్ కటర్లు, పవర్ టిల్లర్లు, మొక్కజొన్న షెల్లర్లు, స్ట్రా బేలర్ వంటి పరికరాలు ఉన్నాయి. దరఖాస్తుకు అవసరమైన పత్రాల్లో ఆధార్, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంక్ పాస్‌బుక్, రెండు పాస్‌పోటోలు, సాయిల్ హెల్త్ కార్డ్, ట్రాక్టర్ పరికరాలకు ఆర్సీ జిరాక్స్ తప్పనిసరిగా జతపరచాలి. దరఖాస్తులు సెప్టెంబర్ 19, 20 తేదీల్లోపు స్వీకరించబడతాయని తెలిపారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ





**చౌదర్ గూడా, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడా మండల్ తుమ్మలపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయులు గందె శంకర్ అకింపేట్ హెడ్మాస్టర్ గా పదోన్నతి పొంది వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం స్కూల్ పిల్లలకు ఉచిత నోట్స్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ కిరణ్ కుమార్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సునీత మేడం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నారాయణ మాజీ అధ్యక్షులు హన్మారి మురళి సామాజిక కార్యకర్త నీల రవీందర్ పి ఆర్ టి యు సంఘ బాధ్యులు ఉపాధ్యాయులుశ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ సురేందర్ టిఆర్టియు కుశాల్ సార్ టి పి యు ఎస్ అధ్యక్షులు విటలయ్య సార్ మాజీ జెడ్పిటిసి రాములు మాజీ ఎంపీటీసీ రజిత సర్పంచ్ మాజీ ప్రేమ్ కుమార్ తదితర గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇద్దరు చిన్నారులు అదృశ్యం

## గంటల్లోనే కేసు ఛేదన
## సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేరవేసిన పోలీసులు



**యాదాద్రి,సెప్టెంబర్ 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల పరిధిలోని రుస్తాపురం సమీపంలోని చోక్లా తండాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. బస్వాపూర్ ప్రాజెక్టు పనులు నిర్వహిస్తున్న మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన ఇద్దరు కూలీల పిల్లలు తండాలో ఆడుకుంటున్న అబ్దుల్ రెహమాన్ 3.5 సంవత్సరాల బాలుడు, ప్రీతి కుమారి (3)బాలిక గురువారం ఉదయం 7.30 గంటల సమయంలో కనిపించకుండాపోయారు. అకస్మాత్తుగా కనపడకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికుల సహాయంతో తల్లిదండ్రులు తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, చిన్నారుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. యాదాద్రి ఏసీపీ పి. శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సిఐ ఎం శంకర్ సూచనల మేరకు తుర్కపల్లి పీఎస్ ఎస్ఐ తకీయుద్దీన్, సిబ్బందితో కలిసి చోక్లా తండాకు చేరుకుని, తప్పిపోయిన పిల్లల ఫోటోలను సేకరించి, గాలింపు చర్యలు ప్రారంభించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు, ఇద్దరు పిల్లలను భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో గుర్తించారు. వీరిని యాదాద్రి ఏసీపీ శ్రీనివాస్ నాయుడు సమక్షంలో వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. పిల్లలు సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేరడంతో మిస్సింగ్ కథ ప్రశాంతంగా ముగిసింది. సమాచారం అందుకున్న క్షణాల్లోనే రంగంలోకి దిగి పిల్లల ఆచూకీ కనిపెట్టిన తుర్కపల్లి ఎస్ఐ, సిబ్బందిని పలువురు అభినందించారు.

# చదువు ద్వారానే అన్ని సాధ్యమవుతాయి

## కలెక్టర్ :ఇలా త్రిపాఠి

**నల్లగొండ, సెప్టెంబర్ 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** గురువారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల స్టోర్ రూమ్ ను వంటగదిని ,పరిసరాలను పరిశీలించారు. అనంతరం భోజనం చేస్తున్న విద్యార్థులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినులు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, తల్లిదండ్రుల కష్టానికి తగ్గట్టుగా విద్యార్థినిలు సైతం బాగా చదివితే భవిష్యత్తులో సమాజంలో మంచి స్థానంలో ఉంటారని, చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని అన్నారు. ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇంగ్లీష్ వల్ల



ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా రాణించవచ్చని అన్నారు. ఆరోగ్యానికి పౌష్టికాహారం తీసుకోవాలని, తప్పనిసరిగా గుడ్లు తినాలని అన్నారు. మినీ గురుకులానికి అప్రోచ్ రోడ్డు కావాలని కోరగా మంజూరు చేశారు. అంతేకాక విద్యార్థులకు ఆట వస్తువులను మంజూరు చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పెద్దవూర ఎంపీడీవో కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చేపట్టిన గృహ నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. శనివారం నాటికి పి ఎం ఆవాస్ యోజన కింద 30% గ్రౌండింగ్ ను పూర్తిచేయాలని ఆదేశించారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ చలకుర్తి జవహర్ నవోదయ విద్యాలయను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న భోజనము, విద్య, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదవడం ద్వారా ఇంటర్మీడియట్ తర్వాత నీట్ వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించవచ్చని, అలాగే స్పెషలైజేషన్ కోర్సులలో మంచి మార్కులు సాధిస్తే ఆ సబ్జెక్టులో సైతం బాగా రాణించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైబ్రరీని పరిశీలించారు .జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, పెద్దవూర తహసిల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈఓ రాము, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి, పాఠశాలల ప్రిన్సిపాల్స్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాండురంగారెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఉండెల బాబురావు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ**

“అందరిని చిరునవ్వుతో పలకరించే తత్వం, కల్మషం లేని వ్యక్తిత్వం, మాట ఇస్తే తప్పనితనం, పేదల పట్ల ఆత్మీయతు అన్నీ కలబోసిన ప్రజానాయకుడు రంజిత్ రెడ్డి. ఆయన ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నాం” అని అన్నారు.


# జ్యోతి నగర్ కాలనీలో కమాన్ ప్రారంభం






**బోడుప్పల్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ జ్యోతి నగర్ కాలనీలో కమాన్ నిర్మాణాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కాలనీ వాసులతో కలిసి రిబ్బన్ కట్ చేసి కమాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక మాజీ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాలనీలకు కమాన్లు అంటే తోరణాల్లాంటి గౌరవప్రతీకలు అని అభిప్రాయపడ్డారు. గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ తన డివిజన్‌లోని ప్రతి కాలనీలో మౌలిక వసతులుగా CC రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలు లేకుండా చేశానని, జ్యోతి నగర్ కాలనీకి కమాన్ కావాలని అసోసియేషన్ కోరిన వెంటనే పూర్తి బాధ్యత తీసుకొని నిర్మాణానికి సహకరించానని తెలిపారు. పదవితో సంబంధం లేకుండా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, భుక్య సుమన్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, బొమ్మక్ కళ్యాణ్, సీసా వెంకటేష్ గౌడ్, జక్క పద్మారాములు, గుర్రాల రాము యాదవ్, సాయి యాదవ్, సిలివేరి విజయ్, వార్డ్ ఆఫీసర్ జడిగే శ్రీను, జ్యోతి నగర్ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అవేర్ హాస్పిటల్ -తిమ్మాపూర్ రోడ్డుకు కేంద్ర నిధులు మంజూరు



**మహేశ్వరం, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మహేశ్వరం నియోజకవర్గంలోని శ్రీశైలం హైవే అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం సి.ఆర్.ఐ.ఎఫ్ నిధుల కింద 38 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ సానుకూలంగా స్పందించినట్లు బిజెపి మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను గమనించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి ఈ విషయాన్ని గడ్కారీ దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. అవేర్ హాస్పిటల్ నుండి లేమూరు మీదుగా తిమ్మాపూర్ వరకు 14 కిలోమీటర్ల రోడ్డుకు నిధులు మంజూరవడం పట్ల శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర మంత్రులు నితిన్ గడ్కారీ, కిషన్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తనపై మీడియాలో,సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను పుకార్లను తీవ్రంగా ఖండించిన రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, సెప్టెంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కొన్ని చానల్లో సోషల్ మీడియాలో నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తినే విధంగా తప్పుడు వార్తలు వస్తున్నాయి.ఈ మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి పేపర్ ని తలపించేలా అందజ్యోతి అనే పేరుతో ప్రింట్ చేసి కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదన్న రాజగోపాల్ రెడ్డి అనే శీర్షికన నేను అనని మాటలు అన్నట్లు ప్రచురిస్తున్నారు..కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి మొట్టమొదటి అసెంబ్లీలో ప్రస్తావించిందే నేను.. నాకు మంత్రి పదవి రానందుకు రేవంత్ రెడ్డి గారి పైన,ప్రభుత్వం పైన నేను అనని మాటలను అన్నట్లు తప్పుడు కథనాలను సృష్టించి అబద్దాలను ప్రచారం చేస్తున్నారు..నా పైన వచ్చే తప్పుడు వార్తలను అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నా.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఒకసారి ఎంపీగా ఒకసారి ఎమ్మెల్సీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు కాంగ్రెస్ పార్టీ అన్న సోనియా గాంధీ గారు అన్న రాహుల్ గాంధీ గారు అన్నా ఎంతో అభిమానం..




**మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం..**

నేను రాజీనామా చేస్తున్నానని,పార్టీ మారుతున్నానని,పార్టీ పెడుతున్నానని తప్పుడు వార్తలు రాస్తున్నారు..కొందరు గిట్టని వ్యక్తులు నా ప్రతిష్ట దెబ్బతీయడానికి సోషల్ మీడియా ద్వారా అవస్తవాలు పుకార్లు ప్రచారం చేస్తున్నారు.. దయచేసి తెలంగాణ సమాజం పుకార్లను నమ్మకండి..కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా,కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొన్ని సందర్భాలలో అంతర్గతంగా బహిర్గతంగా ఈ విధంగా చేస్తే బాగుంటుంది అని కొన్ని వేదికల్లో చెప్పడం జరిగింది.. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో కొంతమంది అనుకూలంగా మార్చుకున్నారని అనుమానాలు ఉన్నాయి..భూ నిర్వాసితుల విషయంలో కూడా తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తే బాగుంటుంది అని నా అభిప్రాయం చెప్పాను.. ఈరోజు కూడా నేను గుంటూరు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళ్తుంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారిని కలవడానికి వెళ్తున్నాడని పుకార్లు సృష్టిస్తున్నారు..నేను గుంటూరు వెళుతున్నాను అంటే మా నియోజకవర్గంలో నుంచి కూడా కొంతమంది నాయకులు నాతో వస్తా అన్నారు.. నేను మా నాయకులు కలిసి గుంటూరులో ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అటు నుండి విజయవాడ వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకొని వద్దామని వెళ్తున్నాం..దానికి నేను జగన్ ని కలవడానికి వెళ్తున్నానని దుష్ప్రచారం చేస్తున్నారు నా రాజకీయం గురించి నా భవిష్యత్తు గురించి నేను మీడియా సమావేశం పెట్టి చెబుతాను తప్ప అప్పటివరకు ఈ దుష్ప్రచారాలను నమ్మకండని తెలంగాణ సమాజాన్నీ కోరుతున్నానని తెలిపారు.


# పి.ఎ.సి.ఎస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన జయమ్మకు ఘన సన్మానం



**మహేశ్వరం, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మహేశ్వరం మండల కేంద్రంలోని పి.ఎ.సి.ఎస్ మహేశ్వరం నూతన అధ్యక్షురాలిగా చెన్నరెడ్డి జయమ్మ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల అభ్యున్నతికి, యూరియా సరఫరా, ఋణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని, గ్రామీణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమయానుసారంగా చర్యలు తీసుకుంటామని నాగుల సత్యనారాయణ పేర్కొన్నారు. పి.ఎ.సి.ఎస్ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# బడంగ్పేట్ పాఠశాల భవనాన్ని పూర్తి చేయండి: రామకృష్ణారెడ్డి

**బడంగ్పేట్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధ్యలో ఆగిపోయిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని తక్షణమే పూర్తి చేయాలని బిజెపి నేత రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సరూర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మోడీ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతుంటే కాంగ్రెస్ నేతలు కడుపుమంటతో నిరసనలు చేస్తున్నారని విమర్శించారు.ప్రజల సమస్యలపై స్పందించకుండా, నకిలీ నిరసనలతో హడావుడి చేయడం కాంగ్రెస్ నేతల ధోరణిగా అభివర్ణించారు. బడంగ్పేట్ పాఠశాల భవన నిర్మాణం, అండర్‌గ్రౌండ్ నీటి సమస్య, సుల్తాన్పూర్ గ్రామానికి బస్సు సౌకర్యం,









బాలాపూర్ మండలంలోని ప్రభుత్వ స్థలాల కబ్జాలు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు వంటి అంశాలపై కాంగ్రెస్ నేతలు స్పందించలేదని ఆరోపించారు.ప్రజల సంక్షేమం కోసం మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# ఠాగూర్ బాలాజీ సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన న్యాయవాదులు



**కల్వకుర్తి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఠాగూర్ బాలాజీ సింగ్ కుటుంబాన్ని న్యాయవాదులు ఈరోజు పరామర్శించారు. ఇటీవల బాలాజీ సింగ్ తండ్రి మృతి చెందిన నేపథ్యంలో, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది అండేకార్ యాదిలాల్ నేతృత్వంలో న్యాయవాదులు కుటుంబాన్ని పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు లక్ష్మణరాజు, జంగయ్య, మల్లేష్ యాదవ్, నాగరాజు, నజీర్ తదితరులు పాల్గొని బాలాజీ సింగ్ కుటుంబానికి మానసిక ధైర్యం అందించారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

## వీరేందర్ గౌడ్



**మహేశ్వరం, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మహేశ్వరం మండల కేంద్రంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన తుళ్ళ వీరేందర్ గౌడ్‌ను బిజెపి మండల అధ్యక్షుడు టీ. యాదిష్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అయిల్లా యాదయ్య గౌడ్, దేశ్య నాయక్, ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ. యాదిష్ మాట్లాడుతూ వీరేందర్ గౌడ్ పార్టీకి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో బిజెపి మరింత బలపడుతుందని పేర్కొన్నారు. జిల్లా నాయకులు కూడా ఆయన నియామకం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిందని, పార్టీని ప్రతి గ్రామానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, కార్యకర్తల సహకారంతో పార్టీ విజయాలు సాధ్యమవుతాయని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన పారిజాత నరసింహారెడ్డి.



**మీర్ పేట్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల ధాతునగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఇక ముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, గజ్జెల రాంచందర్, బల్వంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పోరెడ్డి సురేందర్ రెడ్డి, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా జడ్జి రజని






**వనపర్తి, సెప్టెంబర్ 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉపాధ్యాయులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి విద్యార్థులకు చట్టాలను తెలియజేయాలి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. గురువారం వనపర్తి జిల్ల కేంద్రంలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనంలో ఉపాధ్యాయులకు ప్రజ్వల సంస్థ ద్వారా చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని ఉపాధ్యాయులకు పోక్సో చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, పోష్ యాక్ట్ మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి తెలియజేశారు. అదేవిధంగా ఉచిత న్యాయ సేవలు మరియు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, ప్రజ్వల కోఆర్డినేటర్ అంబర్ సింగ్, ప్రజ్వల ఇంచార్జ్ కృష్ణవేణి, రిసోర్స్ పర్సన్ శ్రీలత, ఏ.ఎం.ఓలు, మహానంది, ప్రతాపరెడ్డిలు పాల్గొన్నారు.

# విద్యా సంక్షేమం ప్రథమ ప్రాధాన్యత

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**హైదరాబాద్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

హైదరాబాద్ సచివాలయంలో గురువారం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ప్రత్యేక కార్యదర్శి సభ్య సాషి ఘోష్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ శాఖల సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎండీలు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, గురుకుల విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని, ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు కొత్త భవనాలు నిర్మించాలని, పాత భవనాలకు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల చదువులకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, డైట్ చార్జీల పెంపు విద్యా భద్రతకు ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. డ్రాప్‌అవుట్ తగ్గింపు, మెంటర్‌షిప్, స్కిల్ డెవలప్‌మెంట్, జేఈఈ, నీట్, యూపీఎస్సీ వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేక సదుపాయాలపై దృష్టి పెట్టాలని సూచించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు, డిజిటల్ మానిటరింగ్, పారదర్శకత పెంపు వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో షబ్బీర్ అలీ, వేముల శ్రీనివాస్, జ్యోతి బుద్ధ ప్రకాష్, అనితా రామ చంద్రన్, క్షితిజ్, క్రాంతి వెస్లీ, కృష్ణా ఆదిత్య, సీతాలక్ష్మి, శైలజ, షఫియుల్లా, దీపక్ జాన్, ఒబెదుల్లా కొత్వాల్, ప్రీతం, బెల్లయ్య నాయక్, బక్కి వెంకటయ్య, కే తిరుపతి, ముత్తినేని వీరయ్య, మహమ్మద్ ఖురేషి, తాహిర్ బిన్ హమదన్, తారీక్ అన్సారీ, సయ్యద్ హాజమతుల్లా హుస్సేని తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## కలెక్టర్, ఎస్పీ



**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మంచి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తుందని, చదువుతో పాటు చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అవగాహన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత మోడల్ ఉపాధ్యాయురాలు



**డిండి, సెప్టెంబర్ 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా డిండి మండలం స్థానిక పిఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో బోటనీ పీజీటీగా విధులు నిర్వహిస్తున్న మండ్ల శ్రీలత దేవరకొండ నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఎమ్మెల్యే సీల్డ్, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో డిండి మండల ఎంఈఓ గోపియా నాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# పరకాల బీసీ హాస్టల్‌లో సన్న బియ్యం దందా

## – హాస్టల్ వార్డెన్ రవి అక్రమాలు







**– 12 క్వింటాల బియ్యం సీజ్**

**వరంగల్, సెప్టెంబర్ 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతుండగా, కొందరు హాస్టల్ వార్డెన్ల నిర్లక్ష్యం, అక్రమాల వల్ల ఆ లక్ష్యం నీరుగారుతోంది. పరకాల మండల కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో భారీ బియ్యం దందా బయటపడింది. పేదవిద్యార్థుల కోసం కేటాయించిన 12 క్వింటాల సన్న బియ్యం ను హాస్టల్ వార్డెన్ అందె రవి ఒక వ్యక్తికి అమ్మేశాడు. ఆ బియ్యాన్ని ప్రైవేటు వాహనంలో తరలిస్తుండగా పట్టుబడింది. రెవెన్యూ అధికారులు వెంటనే వాహనాన్ని అదుపులోకి తీసుకుని, పంచనామా నిర్వహించి బియ్యాన్ని సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటనపై ఎమ్మార్పీఎస్ తీవ్రంగా స్పందించింది. హాస్టల్ వార్డెన్ రవి పై తక్షణమే సస్పెన్షన్ చేసి, శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించింది.

## మహేశ్వర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఉప్పు సత్యనారాయణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్‌లో సోషియల్ వెల్ఫేర్ పూర్వ ఉప సంచాలకులు సోమవరపు మహేశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ డిపార్ట్మెంట్ మినిస్టీరియల్ స్టాప్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేశ్వర్ సుభాషిణి దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ **సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ**
"నీతి, నిజాయితీకి మారుపేరుగా మహేశ్వర్ సార్ సేవలు భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలుస్తాయి. క్రమశిక్షణతో విధులను నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు" అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో నీలగిరి ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక సంపాదకులు కండె వెంకట్, జనరల్ మేనేజర్ బొజ్జ నిఖిల్, ఇండ్ల శరత్చంద్ర తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# సైగల భాష అందరూ నేర్చుకోవాలి

## కలెక్టర్ పమేలా




**కరీంనగర్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ విద్యానగర్లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ సైన్ లాంగ్వేజ్ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ సాగేదని, అందుకే సైన్ లాంగ్వేజ్‌ను చిన్నచూపు చూడకూడదని సూచించారు. ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండడం ద్వారా దివ్యాంగులకు అంతర్జాతీయంగా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారులకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజ్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ సేవలో ఒకసారైనా బధిరుల పాఠశాలలో విధులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు టైలరింగ్, రైటింగ్ వంటి స్కిల్స్‌తో పాటు, డ్రాయింగ్, మొబైల్ రిపేరింగ్ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని, విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా సైన్ లాంగ్వేజ్ నేర్చుకొని అధికారులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జి.సి.డి.ఓ కృపారాణి, తహసిల్దార్ నరేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ కమల తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈ నెల 22వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యే శరన్నవరాత్రి మహోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ



అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువా కప్పి సన్మానించి, ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె రవి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస శేఖర్, కంది ప్రవీణ్, పాపిశెట్టి శ్రీనివాస్, ముత్యాలు, వేణు, వీరేష్, దుగ్గి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

# కొత్తకోట తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**కొత్తకోట, సెప్టెంబర్ 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కొత్తకోట మండల తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు.ఇనాము రద్దుకు సంబంధించిన ఓఆర్‌సి సర్టిఫికెట్ కోసం లంచం డిమాండ్ చేసినట్లు రైతు ఫిర్యాదు చేయడంతో, ఏసీబీ డీఎస్పీ సిహెచ్. బాలకృష్ణ నేతృత్వంలోని బృందం సాక్ష్యాధారాలతో దర్యాప్తు చేపట్టింది.విచారణలో అక్రమ డిమాండ్ నిరూపితమైన నేపథ్యంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చిలుక వాసు, సర్వేయర్ నవీన్ రెడ్డి పై కేసులు నమోదు చేశారు. ప్రజల్లో అవినీతి అధికారులపై నమ్మకాన్ని పెంపొందించే దిశగా ఏసీబీ కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.

# కాల్వ శ్రీరాంపూర్ రోడ్డుకు విస్తరణ పనులు వేగవంతం చేయండి

## ఎమ్మెల్యే విజయరమణ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సుల్తానాబాద్ పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్తున్న రోడ్డును విస్తరించేందుకు చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అధికారులను ఆదేశించారు. రూ.65 లక్షల నిధులతో కొత్త గదుల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన ఆయన, వాణిజ్య గదులను కూల్చి వెనుక భాగంలో కొత్త గదులు నిర్మించాలని సూచించారు. నెల రోజుల్లోగా రోడ్డు విస్తరణ పూర్తవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినిపల్ ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ దామోదర్ రావు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథని వైద్యశాలలో సీనియర్ సివిల్ జడ్జి ఆకస్మిక తనిఖీ



**మంథని, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంథని సామాజిక వైద్యశాలలో సీనియర్ సివిల్ జడ్జి వి. భవానీ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, మందుల సరఫరా, గడువు తేదీలు, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతను సమీక్షించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరిండెంట్ డా. రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శతవత్సరంలో అడుగుపెట్టిన న్యాయవాది జమాలుద్దీన్‌కు ఘన సన్మానం



**కరీంనగర్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సీనియర్ న్యాయవాది ఖాజా జమాలుద్దీన్ అహ్మద్ 100వ సంవత్సరం లో అడుగుపెట్టిన సందర్భంగా గురువారం ఆయన ముకరంపుర నివాసంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు నేతృత్వంలో శాలువ కప్పి, పూలమాల వేసి ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. 1947లో కరీంనగర్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ పొందిన జమాలుద్దీన్, అనేక కేసులు వాదించి కక్షిదారులకు న్యాయం అందించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించిన న్యాయవాదులు, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పల్లెర్ల గోపాలకృష్ణ, సయ్యద్ చాంద్, పీవీ రాజ్ కుమార్, నయీం సిద్ధిఖీ, కొత్త ప్రకాశ్, సిరికొండ శ్రీధర్ రావు, సయ్యద్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీగా ఉందాం .... కలిసి ముందుకు సాగుదాం...





**-సంక్షేమ శాఖను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుదాం...**
**-ఎస్సీడిడి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్...**
**-మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్టాఫ్ అసోసియేషన్ కార్యవర్గం ......**
**-అడిషనల్ డైరెక్టర్ ను సన్మానించిన ఉప్పు సత్యనారాయణ, హెచ్ఓడి స్టాఫ్ మరియు కార్యవర్గం..**

**మాసాబ్ ట్యాంక్,సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖను ముందుకు తీసుకెళ్లే ఎస్సిడిడి మినిస్టీరియల్ అసోసియేషన్ ఉద్యోగస్తులకు సహకరించాలని అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ అన్నారు. ఉద్యోగస్తులు అధికారులు ఫ్రెండ్లీగా కలిసి ముందుకు సాగుతేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఫ్రెండ్లీ గవర్నమెంట్ కు సహకరిద్దామని ఏడి సి.శ్రీధర్ అన్నారు. తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ కు ఇటీవల జరిగిన ఎన్నికలలో నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ మాసాబ్ ట్యాంక్ లోని డిఎస్ఎస్ భవన్ లో తెలంగాణ ఎస్సీడి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏడి శ్రీధర్ మాట్లాడుతూ అంతా మనవాళ్లేనని, కొత్త వాళ్ళు ఎవరూ లేరని ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని మినిస్టీరియల్ స్టాప్ అసోసియేషన్ కు కోరారు. డిపార్ట్మెంట్ లో మొదటినుంచి కలిసి మెలిసి పని చేసిన ఉద్యోగస్తులే మని అసోసియేషన్ కు ఎన్నిక కావడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో హెచ్ఓడి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, అలీం, బాలస్వామి రెడ్డి, అరీఫ్, క్రిస్టఫర్, కళ్యాణ్, హబీబ్ లతో కలిసి నూతన కార్యవర్గ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ సలహాదారు జంపాల సజన్ కుమార్, ఉపాధ్యక్షులు జయపాల్, సూపరింటెండెంట్ లు ప్రధాన కార్యదర్శి యు.అరవింద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవ, శ్రీహరి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ సూపరింటెండెంట్ లను అడ్మిన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లుగా గుర్తించాలని కోరారు.సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ ల పెండింగ్ సమస్యలను సెక్రటరీ, కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిద్దామని అన్నారు. ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో డీఎస్సీడిఓ కేడర్ స్ట్రెంత్ కోసం ప్రభుత్వం దగ్గర ఉన్న ఫైల్ ను ఆమోదం పొందేలాగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న 5 సూపరింటెండెంట్ ల పోస్టులను మంజూరు చేయాలని, సూపరింటెండెంట్ పోస్టులను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా గుర్తించాలని, గెజిటెడ్ ర్యాంక్ కల్పించాలని కోరారు. సీనియర్ అసిస్టెంట్లను కార్యాలయాల్లో పనిచేసే విధంగా అవకాశం ఇవ్వాలని కోరారు. జూనియర్ అసిస్టెంట్ కం టైపిస్టులను 130/ 2016 జీవో ప్రకారం జూనియర్ అసిస్టెంట్ లుగా కన్వర్ట్ చేయాలని ఉప్పు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా అడిషనల్ డైరెక్టర్ సి. శ్రీధర్ సార్ ను మరియు మొన్నటి వరకు అసోసియేషన్ అధ్యక్షులుగా ఉండి పదోన్నతి పొంది హెచ్ఓడి లో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న శ్రీనివాస్ ను ఎస్సీడిడి మినిస్టీరియల్ స్టాఫ్ నూతన కార్యవర్గం ఘనంగా సత్కరించింది.

# ఆరోగ్యవంతమైన కుటుంబమే సమాజ అభివృద్ధికి పునాది

## ఎమ్మెల్యే గండ్ర

**చిట్యాల, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన "స్వస్త్ నారీ -స్వశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే కుటుంబ ఆరోగ్యానికి పునాదని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఆరోగ్య సదుపాయాలు చేరే వరకు కృషి చేస్తానని, వైద్య



సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు సమగ్ర వైద్య పరీక్షలు, చిన్నారులకు టీకా కార్యక్రమాలు, పోషకాహారంపై అవగాహన కల్పించడం ద్వారా సమాజ ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు.అదే రోజు జూకల్ గ్రామంలో నిర్వహించిన పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. పోషకాహారం ప్రతి కుటుంబ హక్కుగా భావించి, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు సమయానికి సరైన పోషకాహారం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత చెన్న చందర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1,90,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు. డాక్టర్ బెల్లయ్య నాయక్, కలెక్టర్ రాహుల్ శర్మ కూడా ఆయనతో కలిసి పాల్గొన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చందర్‌కు ధైర్యంగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే, ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

## కలెక్టర్ పమేలా




**కరీంనగర్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లాలో పత్తి పంట సేకరణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రేడర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన ఆమె, జిల్లాలో 44,885 ఎకరాల్లో పత్తి సాగైందని, 5,38,620 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని తెలిపారు.కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గోపాలరావుపేట మార్కెట్ కమిటీల పరిధిలోని 15 జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతుల ఆధార్, బ్యాంక్ ఖాతా అనుసంధానం, కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. మిల్లుల్లో మరమ్మతులు, ఫైర్ సేఫ్టీ చర్యలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్, వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి, సీసీఏ, విద్యుత్ శాఖ అధికారులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# సుడా అభివృద్ధి పనులపై సమీక్ష



**కరీంనగర్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ సుడా కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్ నేతృత్వంలో పలు అభివృద్ధి అంశాలపై చర్చ జరిగింది. నగరంలోని మిగిలిన కూడళ్ల సుందరీకరణ, నూతన లేఅవుట్ల ప్రతిపాదనలు, కమర్షియల్ బిల్డింగ్, ఐడీఎస్ఎంటి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా చొక్కారావు ఐల్యాండ్ సుందరీకరణ, ప్రధాన రోడ్లలో బ్రిడ్జిలపై నెక్లెస్ రోడ్ మాదిరిగా ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.కొక్కెరకుంట - కోనాయపల్లి రోడ్డుకు నిధులు కేటాయించామని, అభివృద్ధి చార్జీలు చెల్లించని పెట్రోల్ బంకులు, ఫామ్‌లకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. లేఅవుట్ల కోసం రెవెన్యూ ల్యాండ్ సర్వే ఆధారంగా కమిటీ ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. సమావేశంలో సీపీవో ఆంజనేయులు, ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ యాదగిరి, డీఈఈ రాజేంద్ర ప్రసాద్, టీపీవో శ్రీధర్ ప్రసాద్, టీపీఎస్ సంధ్య అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేట, ముచ్చర్లలో మోడీ సైకిళ్ల పంపిణీ




**గంభీరావుపేట, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు సి.ఎస్.ఆర్ నిధులతో ఉచితంగా 20,000 మోడీ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట, ముచ్చర్ల గ్రామాల్లో 18 మంది విద్యార్థినీ విద్యార్థులకు హెచ్ఎం వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశాలు నిర్వహించి బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేశ్ సైకిళ్లు అందజేశారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి బండి సంజయ్ గారికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బిజెపి నాయకులు గంట అశోక్, రాజేందర్ రెడ్డి, వజిత్ హుస్సేన్, మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, నర్సింలు, మోహన్, డా. సత్యనారాయణ, సర్వోత్తమ్, చంద్రం యాదవ్, పూల్య నాయక్, మహేష్ యాదవ్, దేవరాజు, దేవేందర్ నాయక్, భాస్కర్, సత్యం, దేవా గౌడ్, నవీన్, రాజేష్, గాడిచెర్ల రాకేష్, దుర్గేష్, శ్రీనివాస్, అనిల్ రెడ్డి, నర్సాగౌడ్, వంగ నిఖిల్ రెడ్డి, లక్ష్మణ్, వంశీ కృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబంపై పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం తీవ్ర విమర్శలు



**కరీంనగర్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ ఆర్&బి గెస్ట్ హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు చేశారు. గ్యాంగ్‌స్టర్ నయీం ఆస్తుల లెక్కలు, కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హరీష్ రావు విచారణలో చేసిన వ్యాఖ్యల ప్రకారం, కేసీఆర్ అన్నింటికీ సూత్రధారి అని, కుటుంబం జీవితాంతం జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని అన్నారు. నయీం వద్ద స్వాధీనం చేసుకున్న 2 వేల ఎకరాల భూమి, 2 వేల కోట్ల రూపాయల సొమ్ము జాడ లేకుండా పోయిందని, వాటిని కేసీఆర్ ఖాజానాలో జమ చేశారని ఆరోపించారు. పాత సచివాలయం కూల్చిన సమయంలో తవ్వకాల్లో బయటపడ్డ వజ్రాలు, బంగారం నాణేలు ప్రభుత్వ ఖజానాకు కాకుండా కేసీఆర్ ఫాం హౌస్‌కు తరలించారని, ఈ వ్యవహారంపై విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్మేసే పరిస్థితి వస్తుందని, తెలంగాణ ప్రజలు త్వరలోనే కేసీఆర్ కుటుంబాన్ని తన్ని తరిమేస్తారని గజ్జెల కాంతం వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో ఎర్ర శ్రీనివాస్, క్యాదాషి ప్రభాకర్, సముద్రాల అజయ్, గజ్జెల ఆనందరావు, నీరుకుళ్ళ అనిల్, గడ్డం నాగరాజు, గుంటుకు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాద వితరణ




**కరీంనగర్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ బాలాజీనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం లయన్ తాటిపెల్లి భాస్కర్ గారి పితృదేవతల జ్ఞాపకార్థంగా ప్రభుత్వ ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు తాటిపెల్లి భాస్కర్, సతీష్ బాబు, గ్యాజంగి భూపతి, అధ్యక్షులు అరికొంతం రవీందర్ రెడ్డి, రావికంటి కృష్ణ కిషోర్, జీవీ లక్ష్మీనారాయణ, రావికంటి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడరాదు

**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కురుస్తున్న భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు వంకల వల్ల పంటలు సాగు చేసిన రైతులు అధైర్య పడరాదని టిడిపి యువ నాయకుడు భూమా విఖ్యాత రెడ్డి కోరారు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉయ్యాలవాడ మండలం హరివరం హరివరం గ్రామంలో కి వరద నీరు ప్రవేశించడంతో తీవ్రంగా నష్టపోయిన గ్రామ ప్రజలు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు కూటమి ప్రభుత్వము ప్రజలను రైతులను ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు వరద నీరు బయటకు వెళ్లేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కలెక్టర్ నిర్లక్ష్యంపై ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్‌పోర్ట్ భూసేకరణ వివరాలు అడిగితే "నా దగ్గర లేవు" అనే నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని, మెసేజ్‌లు చేసినా స్పందించలేదని మండిపడ్డారు. "ఒక ఎంపీగా నాకే సమాధానం ఇవ్వకపోతే సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారు?" అని ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో 'స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన ఎంపీ, మహిళలకు ప్రధాన మంత్రి మాతృవందన పథకం ప్రయోజనాలను వివరించారు. ఆసుపత్రికి అంబులెన్స్ అవసరమని ప్రజలు కోరడంతో ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అందించేందుకు హామీ ఇచ్చారు. అనంతరం కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రి పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్పందనపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీ, "ప్రజా సమస్యలపై స్పందించాలనేది రిక్వెస్ట్ కాదు, బాధ్యత" అని గుర్తుచేశారు. "ఎంపీ సూచించిన పనులు చేయొద్దని నిబంధనలు ఏమైనా ఉన్నాయా?" అని నిలదీశారు. కలెక్టర్ మాత్రం ఎలాంటి సమాధానం ఇవ్వకుండానే అక్కడి నుండి వెనుదిరిగారు.

## పితృదేవతల జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ




**కరీంనగర్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ సివిల్ హాస్పిటల్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ ననువాల గిరిధర్ రావు, లయన్ లేడీ ననువాల హరిప్రియ గార్ల పితృదేవతల జ్ఞాపకార్థంగా 200 మంది నిరుపేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గిరిధర్ రావు మాట్లాడుతూ, క్లబ్ సభ్యుల పుట్టినరోజులు, పెళ్లిరోజులు, పెద్దల జ్ఞాపకార్థంగా పేదల కడుపు నింపే సేవా కార్యక్రమాన్ని ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీల్స్ ఆన్ మీల్స్ కోఆర్డినేటర్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్, లయన్ రవీందర్ రెడ్డి, లయన్ పాశం నర్సింహా రెడ్డి, కార్యదర్శి లయన్ డా. కుంబోజు రమేష్, కోశాధికారి లయన్ చిలుపూరి రాములు, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ బండారి గంగాధర్, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ గోనె చంద్రారెడ్డి, డైరెక్టర్ రావికంటి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న బోధన పద్ధతులతో ఆకట్టుకున్న టిఎల్ఎం మేళా



**కరీంనగర్, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి టీచింగ్ –లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళా విద్యాభివృద్ధికి నూతన దిశగా నిలిచింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వతహాగా తయారు చేసిన టిఎల్ఎం నమూనాలను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. తక్కువ ఖర్చుతో విద్యార్థులకు ఎక్కువ జ్ఞానం అందించే ఈ మెటీరియల్ ఎంతో ఆకట్టుకుంటోందని ఆమె ప్రశంసించారు. మండల స్థాయిలో ఎంపికైన పది పాఠశాలల టిఎల్ఎం నమూనాలను జిల్లా స్థాయికి ఎంపిక చేసి మేళా నిర్వహించారు. రాష్ట్రస్థాయి మేళాలో ప్రదర్శించేందుకు వీటిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. టిఎల్ఎం ద్వారా బోధన తల్లిదండ్రులకు కూడా తెలియజేయాల్సిన అవసరం ఉందని, కరీంనగర్ విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ద్వారా వీడియో రూపంలో ప్రజలకు చూపించాలని సూచించారుఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పాలకుర్తి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ గురువారం పాలకుర్తి మండలం బసంత్ నగర్ వర్కర్స్ క్లబ్ ఆవరణలో మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించి, మెడికల్ క్యాంపును పరిశీలించారు. పరిసర గ్రామాల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అధిక శాతం కార్మిక కుటుంబాలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైతే హైదరాబాద్ ఆసుపత్రులకు పంపించి మెరుగైన చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆరోగ్యశ్రీ కింద పది లక్షల వరకు చికిత్స ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని, అదనపు ఖర్చులకు ఎల్.ఓ.సి. మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు క్యాస శ్రీనివాస్, లక్ష్మీ వాణి, నాగిరెడ్డి, అనీష్ పబ్బా, రాజశేఖర రెడ్డి, నాగరాజు, రాజీవ్, గోపికాంత్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చేపల పులుసు సంచార వాహనం ప్రారంభం



**పాలకుర్తి, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ గురువారం పాలకుర్తి మండలం బసంత్ నగర్ వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో "సహకార ఇందిర మహిళ శక్తి మహిళ భరోసా సమాఖ్య" ఆధ్వర్యంలో చేపల పులుసు సంచార విక్రయ వాహనాన్ని ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా గ్రామీణ ప్రజలకు నేరుగా ఇంటి వద్దకే శుభ్రంగా తరిగిన చేపలు, ప్రసిద్ధ చేపల పులుసు సరసమైన ధరకు అందించనున్నారు. ఈ కార్యక్రమం మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటుగా, గ్రామీణ అభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వం చేపట్టిన వినూత్న ప్రయత్నంగా నిలుస్తోంది. శిక్షణ, ఆర్థిక వనరులు, మార్కెటింగ్ మద్దతుతో మహిళా శక్తి సమాఖ్య సభ్యులు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "ప్రతి గ్రామంలో మహిళలు ఉపాధి అవకాశాలు సృష్టించుకొని కుటుంబానికి ఆదాయం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ చేపల విక్రయ వాహనం మంచి ప్రారంభం. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి మోడల్‌ను విస్తరిస్తాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోడీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**జగిత్యాల, సెప్టెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చిన నేపథ్యంలో, బీజేపీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మంచినీళ్ల భావి, గాంధీనగర్ ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు కూడళ్లలో పిచ్చిమొక్కలు తొలగించి, నిలువ ఉన్న నీటిని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, మోడీ పిలుపును ప్రజలంతా పాటించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి సుంకేటి దశరథరెడ్డి, కార్యదర్శి సాంబారి కళావతి, జుంబర్తి దివాకర్, సుంచు సురేష్, ఆముదరాజు, గదాసు రాజేందర్, ఇట్యాల రాము, పవన్ సింగ్, గడ్డల లక్ష్మి, నక్క జీవన్, మర్రిపల్లి సాగర్, కదర్ల లావణ్య, పిండేరు భానుప్రియ, కళ్యాణ్ బాబు, కుక్కల ధర్మేందర్, గుండేటి గోపి, నక్క వినీత్, బోరుగల్ల ప్రసాద్, నక్క ప్రతాప్, నితిన్, వరికుప్పల వెంకట్, బొల్లారం కిషన్, మహేష్ నివాస్, నిందిత్ తదితరులు పాల్గొన్నారు.